క్లుప్తంగా

వైద్య ఖర్చులకు కదిరి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన గొంట్ల పాపయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు శీలంవారిపల్లెలోని ఆయన నివాసంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదు సాయం చేశారు. మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ బసవతారకం వైద్యశాలకు సిఫార్సు చేశారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కౌన్సిలర్ రామనబోయిన శ్రీనివాస్, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, తోట శ్రీరాములు పలువురు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి


టంగుటూరులో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి రమణారెడ్డి

టంగుటూరు: అగ్ని ప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపక అధికారి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగితే సమాచారం అందించాలన్నారు. సిబ్బంది నాగేశ్వరరావు, బంగారుబాబు, బాలకృష్ణ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి


చెక్కు అందిస్తున్న ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్

టంగుటూరు: ఖాతాదారులు ఎస్‌బీఐలో ఇన్సూరెన్సు సద్వినియోగ చేసుకోవాలని మండలంలోని కొణిజేడు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఇన్సూరెన్సు పాలసీ చేయించుకున్న దాసరి రాణి ప్రమాదవశాత్తు మృతి చెందగా, వారి నామిని భర్త శ్రీనివాసరావుకు శుక్రవారం రూ. 10 లక్షలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ దాసరి రాణి అనే ఖాతాదారిణి బ్యాంకులో రూ. 500 ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్సు చేసిందన్నారు. ఆమె గత ఏడాది ప్రమాదంలో మృతి చెందగా, కొణిజేడు బ్రాంచిలో రూ. 10 లక్షలు నామినీకి అందించారన్నారు. రూ. 500 ప్రీమియం కడితే రూ. 10 లక్షలు, రూ. 1000 ఇన్సూరెన్సు పాలసీ చేసుకుంటే రూ. 20 లక్షలు అందిస్తామన్నారు. క్యాష్ ఆఫీసర్ కార్తీక్, ఫీల్డు ఆఫీసర్ తిరుపతి పాల్గొన్నారు.

'స్వామి' నామినేషన్‌లో అపశ్రుతి


మంటలను ఆర్పివేస్తున్న సిబ్బంది

కొండపి (మర్రిపూడి): కొండపి అసెంబ్లీ అభ్యర్థి శుక్రవారం కొండపిలో టీడీపీ అభ్యర్థి డోలా బాల వీరాంజనేయస్వామి నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. నామినేషన్ సందర్భంగా బహిరంగ సభ, భోజనాల కోసం ఏర్పాటు చేసిన షామియానాపై స్వామి ర్యాలీ సందర్భంగా కాలుస్తున్న బాణసంచా నిప్పు రవ్వలు పడ్డాయి. దీంతో షామియానా కొంచెం భాగం తగులబడింది. అక్కడ ఉన్న నాయకులు వెంటనే ఫైర్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. కార్యక్రమంలో అగ్నిమాపకాధికారి సీహెచ్ వెంకటరావు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

మర్రిపూడి: పంచాయతీ పరిధిలో పని చేస్తున్న నాలుగురు గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగానికి శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు అందజేశారు. జగనన్న కోసం తాము సైతం సిద్ధమంటూ గ్రామానికి చెందిన దారుకు మల్లి పెద్దిరెడ్డి, గొంటువైష్ణవి, చేరెడ్డి అనూషా, గొంటు సుమాంజలి తమ ఉద్యోగానికి రిజైన్ చేసి పార్టీ కార్యక్రమాల్లో ఆసక్తిగా పాల్గొన్నారు.

రూ.1.35 లక్షలు స్వాధీనం

పామూరు: పామూరులో సీఐ యం.రామానాయక్, ఎస్సై యం.సైదుబాబు శుక్రవారం ఎన్నికల తనిఖీల్లో బాగంగా పలుచోట్ల తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా సీఐ, ఎస్సై స్థానిక నెల్లూరురోడ్డులోని లాడ్జిలో తనిఖీచేయగా అనుమతులకు మించి నగదు కలిగి ఉన్న వ్యక్తి వద్ద నుంచి రూ.1.35 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా అక్రమంగా మద్యం విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తి వద్ద 13 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.


పొన్నలూరులో మాట్లాడుతున్న మంత్రి సురేష్


మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

నేను సింగరాయకొండ వాసిని

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- ఈనెల 22న నామినేషన్ వేస్తా
- నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయండి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): 'నేను సింగరాయకొండ మండల కేంద్రంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉన్న సింగరాయకొండ వాసిని. కొండపి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. మా మేనిఫెస్టో ప్రకటించా. ఇచ్చిన హామీల ప్రకారం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. ఒక్క అవకాశం ఇవ్వండి' అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ కొనకొనమిట్ల వద్ద జరిగిన సిద్ధం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పేరును అధికారికంగా ప్రకటించారని తెలిపారు. తాను డిసెంబర్ 11న నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. ఈ నాలుగు నెలల కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని చివరికి తుది ఘట్టం ప్రారంభమయిందన్నారు. ఈనెల 22వ తేదీ సోమవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు వెంటరాగా భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై మండల కేంద్రంలో భారీ ర్యాలీగా సాగి టంగుటూరులోని బొమ్మల సెంటర్‌లో సభ నిర్వహించి అక్కడి నుంచి ర్యాలీగా కొండపి చేరుకుని నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి మండలాల వారీగా వేలాదిగా తరలిరావాలని ఆయన కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసే వరకు శ్రమిద్దామని కార్యకర్తలకు సూచించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, షేక్ పటేల్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, కనుమళ్ల సొసైటి అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, షేక్ సలీంభాషా, భాగ్యమ్మ, చుక్కా కిరణ్‌కుమార్, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్ బాషా పాల్గొన్నారు.

పొన్నలూరు: ఈ నెల 22న కొండపి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ కోరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ ప్రక్రియపై వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 22న సోమవారం ఉదయం 10 గంటలకు సింగరాయకొండ నుంచి ర్యాలీగా టంగుటూరుకు చేరుకుని బొమ్మల సెంటర్ మీదుగా కొండపి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తానన్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ రోజే వైఎస్సార్ సీపీ విజయం తేలిపోవాలని, ప్రతి కార్యకర్త, నాయకుడు వైఎస్సార్ సీపీ విజయం కోసం భారీగా తరలి రావాలన్నారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పరుచూరివారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన నేలపాటి రూబేన్, నేలపాటి దేవయ్య, నేలపాటి జీవరత్నం కుటుంబ సభ్యులు 12 మంది శుక్రవారం మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు అన్ని వర్గాల్లోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిత్యం పని చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన నచ్చే ఈరోజు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటి రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మళ్లీ పట్టం కట్టండి


ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

సీఎస్‌పురం(పామూరు): అభివృద్ధి, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మళ్లీ పట్టం కట్టాలని కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. సీఎస్‌పురంలో శుక్రవారం రాత్రి దద్దాల పరిచయ కార్యక్రమం, ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ కాదని బ్యాక్‌బోన్ అని నిరూపించిన వ్యక్తి సీఎం జగన్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని సీయం చేసుకుందామన్నారు.

చంద్రబాబు మోసం చేశాడు:

తాను ఎంతో నిబద్ధతతో పనిచేసినా చంద్రబాబు టిక్కెట్ ఇవ్వకుండా మోసం చేశాడని కదిరి బాబురావు అన్నారు. డాక్టర్ దద్దాల నారాయణ సేవా దృక్పథం ఉన్నవాడని, కష్టం విలువ తెలిసిన వాడని, నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేస్తాడన్న నమ్మకం ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాలను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా కదిరి బాబూరావు, దద్దాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, మేకల బాలుయాదవ్, సిద్దు వెంకటరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దద్దాల నారాయణ, పక్కన కదిరి బాబూరావు

గిరిజనులకు అండగా వైఎస్సార్ సీపీ

- పీడీసీసీబీ ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: గిరిజనుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసినట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో పార్టీ కౌన్సిలర్, గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు శ్రీరాం సతీష్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలిచినట్లు తెలిపారు. పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలతో రూ లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందని వివరించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి, దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. గిరిజన నాయకులు సంపత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీరాం శ్రీనివాసులు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ సిరుప గోవర్ధన్ రెడ్డి, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, తొగురు పిచ్చయ్య, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పోలక సిద్ధారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, వేదికపై పీడీసీసీబీ చైర్మన్ గఫార్

చారిత్రాత్మక కట్టడాలు దేశ వారసత్వ సంపద

సీఎస్‌పురం(పామూరు): చారిత్రాత్మక కట్టడాలు దేశ వారసత్వ సంపద అని, చారిత్రాత్మక కట్టడాల ఆవశ్యకతను నేటి విద్యార్థులు గుర్తెరగాలని చెన్నపునాయునిపల్లి ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం చాంద్‌బాషా అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ చారిత్రాత్మక కట్టడాల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు చారిత్రాత్మక కట్టడాల నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈసందర్భంగా 8వ తరగతికి చెందిన విద్యార్థి ఖాదర్ ఇర్ఫాన్ రూపొందించిన తాజ్‌మహల్, చరణ్‌తేజ రూపొందించి గేట్ వే ఆఫ్ ఇండియా, 6వ తరగతి విద్యార్థి సుఫియాన్ తయారుచేసిన కుతుబ్‌మినార్ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. . చారిత్రాత్మక కట్టడాలను రక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, సిద్ధయ్య, మధు, దుర్గ పాల్గొన్నారు.

రెండో రోజు మూడు నామినేషన్ల దాఖలు


నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న నేతలు

కొండపి (మర్రిపూడి): కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం 3 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. ఈ నామినేషన్‌లలో యువజన శ్రామిక రైతు పార్టీ నుంచి ఆదిమూలపు సురేష్ తరఫున ఒక సెట్, టీడీపీ తరపున డోలా బాల వీరాంజనేయ స్వామి, డోలా రాజేశ్వరి నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మంత్రి సురేష్ తరఫున నామినేషన్ దాఖలు చేసిన నేతలు వైఎస్సార్ సీపీ అభ్యర్థి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ తరఫున వైఎస్సార్ సీపీ నేతలు, కొండపి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢాకా పిచ్చి రెడ్డి, కొండపి జెడ్పీటీసీ మారెడ్డి అరుణ కుమారి, పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, అన్నాబత్తిన చిన్నా ఉన్నారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్‌లో కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని, మంత్రి సురేష్ గెలుపు తథ్యం అన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 254


వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి సునీల్ కుమార్

కొండపి (మర్రిపూడి): స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలం లో పొగాకు అత్యధిక ధర రూ. 254 పలికింది. వ్యాపారులు నేతివారిపాలెం, రామచంద్రాపురం, గ్రామాలకు చెందిన రైతులు1,111బేళ్ళను వేలానికి తీసుకొని రాగా అందులో 942 బేళ్ళు కొనుగోలయ్యాయి. 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వాహకారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ. 244

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 244కు వ్యాపారులు కొనుగోలు చేశారు. చింతలపాలెం, దావగూడూరు గ్రామాలకి చెందిన రైతులు 965 బేళ్ళను వేలాని తీసుకురాగా 276 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 244 పలకగా, కనిష్ట ధర రూ. 220 పలికింది. 35 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీజేఆర్ సుధాకర్‌బాబు, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, కదిరి బాబురావు, వైఎం ప్రసాద్‌రెడ్డి

- అన్ని వర్గాలకు సముచిత స్థానం
- పార్టీ రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబు

కనిగిరి రూరల్: వెలిగండ్ల మండలం హుస్సేన్‌పురం పంచాయితీకి చెందిన 35 కుటుంబాలు పల్నాటి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరిన వీరిని పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ టీజే సుధాకర్‌బాబు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో మద్దతు మెండుగా ఉందన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసినట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ. లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందని వివరించారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పోలా నాంచారమ్మ, నాగులూరి నాంచరమ్మ, గురునాథం ఏసు, నాగులూరి కోటేష్, రమేష్, నల్లగట్ల సుధాకర్, లుధియమ్మ, నిర్మల, కోటమ్మ, గురునాం రమాదేవి, తిరుపతమ్మ, పోలయ్య, ఇజ్రాయేలు, సరోజ, వెలుగొండయ్య, రాజేష్, రమేష్, బాబు, చిన్నా, సామేలు, నాగులూరి బ్రహ్మయ్య, నాగులు, రాజ్యలలక్ష్మమ్మ లతో పాటు మరి కొందరు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, మాజీ జడ్పీటీసీ రామనతిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన లక్ష్మమ్మ, దద్దాల రాములు, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మాదాల సుబ్బారావు, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, న్యాయవాదులు ఫయాజ్, హన్ను, ఎస్‌కే బజాజ్ బుజ్జీ, ఎస్‌కే రహీం, పండ్ల ఖాదర్, మాలీ యాదవ్, వీరాంజనేయులు, బొట్టు శ్రీను, లక్ష్మర్సు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, ఫయాజ్, పలుకూరి భాస్కర్, ఖాజా, నాలీ యాదవ్, మన్సూర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 15 కుటుంబాలు

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్టం సస్యశ్యామలంగా ఉందని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి దద్దాల నారాయణయాదవ్ సమక్షంలో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. కుమ్మరికుంట స్టాలిన్, మార్క్, ఏసన్న, ప్రవీణ్, జాన్, సీహెచ్ జీవరత్నం, ఆనందరావు, లాజరు, శ్రీను, అశోక్, ప్రసన్నరాజు, ప్రకాశం, ఏస్కేలులు పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాకప్పి పార్టీలోకి దద్దాల నారాయణయాదవ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జలవెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కటికల వెంకటరత్నం, వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, పాణ్యం మురళి, చాగలమర్రి మోష, కుమ్మరికుంట ప్రకాశం, సైకం శివారెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.


నాగిరెడ్డిపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల

22 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంతో పాటు అరివేముల ఎస్సీకాలనీకి చెందిన మొత్తం 22 కుటుంబాల వారు టీడీపీ, జనసేనను వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఆర్‌కేపల్లికి చెందిన రాజు, సీఎస్‌పురంకు చెందిన టి.నారాయణ, గోపి, వెంకట రమణయ్య, అరివేముల ఎస్సీకాలనీకి చెందిన సంగటి ప్రసాద్, భాస్కర్, తెల్లయ్య, విజయ్, ఎస్.ప్రసాద్, ఏసేబు, ఏసురత్నం, ఇమ్మానియేలు, ఎర్మియా, ఆదాము, ఏసయ్య ఉన్నారు.

నామినేషన్‌కు సిద్ధం కావాలి


మర్రిపూడి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

మర్రిపూడి: వైఎస్సార్ సీపీ తరఫున శాసనసభ అభ్యర్థిగా ఈ నెల 22న కొండపిలో నామినేషన్ పత్రాలు దాఖల చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా జన సమీకరణ చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ శ్రేణులకు శుక్రవారం పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. కొండపిలో ఈ నెల 22 మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ వేస్తామని, అందువల్ల మండలంలోని 21 పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా కదలి రావాలని పార్టీ శ్రేణులకు కోరారు. అనంతరం మండలంలోని సన్నమూరు గ్రామానికి చెందిన డీలర్ కోలా మహేంద్ర (35) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందడంతో మంత్రి ఆదిమూలపు సురేష్ గ్రామానికి చేరుకుని నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు దొద్దాలి మల్లికార్జున, బోగసముద్రం విజయ భాస్కర్‌రెడ్డి, మాకినేని వెంకట్రావు, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బీవీ భాస్కర్ రెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, పూనూరి సంజీవరెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కదిరి భాస్కర్, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, గొంటు శివారెడ్డి, గొంటు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు


మార్కొండాపురంలో ఇంటింటి ప్రచారంలో నేతలు


నల్లగండ్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

పామూరు: సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిందేనని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మార్కొండాపురంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభారెడ్డి, చప్పిడి అజయ్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాం శ్రీనివాసులు, బి.వెంకటేశ్వర్లు, యం.నాగేశ్వరరావు, గుడిమెట్ల వేణుగోపాల్‌రావు, బాల అంకిరెడ్డి, పెయ్యల రమణయ్య, మాదాల మహేశ్వరరావు, తిరుపతిరెడ్డి, నాగార్జున, అంజిరెడ్డి, రమణయ్య, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల పరిధిలోని నల్లగుండ్ల పంచాయతీ ఎస్సీ కాలనీలో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. మండల యూత్ అధ్యక్షులు భవనం క్రిష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ బత్తుల శ్రీనివాసులరెడ్డి, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, కలుకూరి చిన్న, బలసాని యోహోసువ, సుధాకర్, జాన్‌సన్, బి.యోసేబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కనిగిరి రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎల్ పెద అంజయ్య(56) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మండలంలోని సుల్తాన్‌పురానికి చెందిన పెద్ద అంజయ్య బైక్ పై మాచవరం వద్ద ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు వెళ్తున్న పామూరు సీఐ రామానాయక్ స్పందించి తన వాహనంలో కనిగిరి ఆస్పత్రికి తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు.